కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కన్వర్టెడ్ క్రిస్టియన్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (26 జులై 2025, శనివారం), రేపు (27 జులై 2025, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414** & **8008001686** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

స్వాతంత్ర్య వేడుకలకు గోకివాడ సర్పంచికి ఆహ్వానం

హరినాథబాబు

పిఠాపురం, న్యూస్‌టుడే: దిల్లీలో ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర్య వేడుకలకు పిఠాపురం మండలం గోకివాడ సర్పంచి కీర్తి హరినాథబాబుకు ఆహ్వానం అందింది. ఆ మేరకు పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ నుంచి ఆయనకు శుక్రవారం సమాచారం అందింది. వేడుకలకు రాష్ట్రం నుంచి 10 మంది సర్పంచులను ఎంపిక చేయగా కాకినాడ జిల్లానుంచి హరినాథబాబుకు మాత్రమే అవకాశం దక్కింది. ఈయన అడ్వకేట్‌గా పనిచేస్తూ, సర్పంచిగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. భార్యాపిల్లలతోపాటు హాజరు కావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రధాని మోదీ సమక్షంలో జరిగే వేడుకల్లో తాను పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందని సర్పంచి వివరించారు.

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే...
పదవీ విరమణ శుభాకాంక్షలు
మీ కుటుంబసభ్యులు, మీ బంధుమిత్రులు,
మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా!
అయితే వారికి అందించండి, అభినందన చందనాలు.
వారి భావి జీవితం సుఖమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ,
ఈనాడు ద్వారా వారికి అందించండి.
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
9177 111 542

కడలి కోరలు.. ఇల్లు ముక్కలు

గతేడాది జులై 3న ఇదే ఇంటి ముందు పర్యటిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



సూరాడపేటలో సముద్ర కోతకు గురైన గృహం

యు.కొత్తపల్లి మండలంలోని సుబ్బంపేట, ఉప్పాడ, జగ్గరాజుపేట, సూరాడపేట, మాయాపట్నం, అమీనాబాదు గ్రామాలు నిత్యం సముద్రం కోతకు గురవుతున్నాయి. వందలాది ఇళ్లు సముద్రంలో కలిసిపోతున్నాయి. సూరాడపేటలోని ఈ ఇంటికి ఓ ప్రత్యేకత ఉంది. 70 ఏళ్లుగా మూడు తరాలకు ప్రతీకగా 9 కుటుంబాలు జీవిస్తున్న ఈ ఇల్లు కొన్ని రోజుల కిందట కడలిపాలైంది. ఇన్నాళ్లు ఉమ్మడి కుటుంబంగా ఉన్న తామంతా తలో దిక్కు అయిపోతున్నామని ప్రస్తుతం ఉంటున్న రత్నం, రాజు, దుర్గాప్రసాద్, లక్ష్మీ, సీత, నాగమణి, దుర్గమ్మ, సరస్వతి, మామిల్ వాపోయారు. గతేడాది జులై 3న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సముద్రం కోత పరిశీలనకు ఇక్కడకు వచ్చారు. ఈ ఇంటి ముందే అధికారులు ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఏడాదికే కోతకు గురవ్వగా తీరప్రాంత రక్షణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, యు.కొత్తపల్లి

పాదగయకు శ్రావణ శోభ

పిఠాపురం పాదగయ క్షేత్రం శ్రావణ మాస శోభను సంతరించుకుంది. శుక్రవారం ఉదయం పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన మహిళలు వ్రతాలు చేసుకున్నారు. ఆలయంలోని పదో శక్తి పీఠం పురుహూతిక, రాజరాజేశ్వరి అమ్మవార్లు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయ స్వామివార్లను దర్శించుకున్నారు. ఈవో జగన్మోహన్‌శ్రీనివాస్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

అలంకరణలో పురుహూతిక, రాజరాజేశ్వరి అమ్మవార్లు

కాకినాడకు 1.. కోనసీమకు 2

పీజీఆర్‌ఎస్‌పై ఐవీఆర్‌ఎస్ సర్వేలో వెల్లడైన స్థానాలు

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

ప్రతి సోమవారం జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న సేవల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాకినాడ జిల్లా ప్రథమ స్థానంలో నిలవగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమకు ద్వితీయ స్థానం లభించింది. తూర్పుగోదావరి 12వ స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రతి రెండు నెలలకోసారి పీజీఆర్‌ఎస్ సేవలపై ఐవీఆర్‌ఎస్ ఫోన్‌కాల్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుంది. ఇందులో ప్రజలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. దీని ఆధారంగా ర్యాంకులు కేటాయించారు.

ప్రశ్నలు ఇలా..

మీ సమస్యపై ఫిర్యాదు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో అధికారి ప్రవర్తన, మాట్లాడే విధానం, సక్రమంగా, మర్యాదపూర్వకంగా ఉన్నాయా.., అధికారి మీ బాధను ఓపికతో వింటున్నారా.. లేక విసుక్కుంటున్నారా.. వారు చూపుతున్న పరిష్కారం సంతృప్తినిస్తుందా.. క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలిస్తున్నారా.. మీరు ఇతరులకు ఈ వేదికను సిఫార్సు చేస్తారా.. తదితర ప్రశ్నలు సంధిస్తున్నారు. ప్రజలకు వారి అభిప్రాయం తెలిపేందుకు అవును, లేదు అనే రెండు ఐచ్ఛికాలను ఇస్తున్నారు. వారు ఇచ్చిన సమాధానం ఆధారంగా జిల్లా అధికారుల పనితీరుపై ప్రభుత్వం ర్యాంకులు ఇస్తుంది.



ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ మహేష్‌కుమార్

ఉమ్మడి జిల్లాలో..

ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించిన సర్వే ఫలితాలు ఇటీవల విడుదల చేశారు. వీటి ప్రకారం కాకినాడలో 3,271, కోనసీమలో 3980, తూర్పుగోదావరిలో 3631 మంది నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. మొత్తం 5 మార్కులకు సర్వే నిర్వహించగా 2.62 మార్కులతో కాకినాడ ప్రథమ, 2.44 మార్కులతో కోనసీమ ద్వితీయ, 1.85 మార్కులతో తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలోనే ఉమ్మడి తూర్పుగోదావరికి మొదటి రెండు స్థానాలు దక్కడంపై ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారులను అభినందిస్తున్నారు. భవిష్యత్తులో ఇవే ఫలితాలను నిలబెట్టుకునేలా చూడాలని సూచిస్తున్నారు.

జిల్లాల వారీగా ప్రజాభిప్రాయం.. శాతాల్లో (అవును అన్నవారు)

జిల్లా	మర్యాదగా ప్రవర్తిస్తున్నారా	ఓపికతో వింటున్నారా	పరిష్కారం నచ్చిందా	తగిన సమాచారం ఇచ్చారా	సంతృప్తి చెందారా	ఇతరులకు సిఫార్సు చేస్తారా
కాకినాడ	97.77	97.62	44.73	77.62	66.34	96.15
కోనసీమ	97.06	94.22	35.01	53.32	63.02	95.15
తూర్పుగోదావరి	98.65	97.38	29.47	39.55	46.54	91.79

27న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి పరీక్ష

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పాఠశాల ప్రాంతీయ విద్య సంయుక్త సంచాలకుల పరిధిలోని రాజమహేంద్రవరం ఎస్తేర్ ఎగ్లిస్ ఎయిడెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, కొంతమూరు ఎస్తేర్ ఎగ్లిస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి ఈనెల 27న కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) నిర్వహణకు చర్యలు తీసుకున్నట్లు ఆర్జేడీ జి.నాగమణి తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు ఐయాన్ డిజిటల్ జోన్ ఎస్.అచ్యుతాపురం (కాకినాడ), ఐయాన్ డిజిటల్ జోన్ లూథర్ గిరి (రాజమహేంద్రవరం)లో పరీక్షలు జరుగుతాయన్నారు. వీటికి సంబంధించి ఎటువంటి సందేహాలున్నా 98485 74622, 83091 77592 నంబర్లలో సంప్రదించాలని నాగమణి సూచించారు.

ఉప్పాడ జాంధానీ చీరలపై విస్తృత ప్రచారం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉప్పాడ జాంధానీ చీరలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖా మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. రాజ్యసభలో శుక్రవారం ఎంపీ సానా సతీష్‌బాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ విషయాన్ని కాకినాడలోని ఎంపీ కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చేనేత కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని, వారు తయారు చేస్తున్న చీరలు, ఇతర చేనేతలకు ఎటువంటి గుర్తింపు, ప్రాధాన్యం, గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నారన్న ఎంపీ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం (ఎన్‌హెచ్‌డీపీ), ముడి పదార్థాల సరఫరా పథకం (ఆర్‌ఎంఎస్‌ఎస్) కింద అర్హత కలిగిన చేనేత ఏజెన్సీలకు అప్‌గ్రేడ్ చేసిన మగ్గాలు, ముడి పదార్థాలు రాయితీపై ఇస్తున్నామని పేర్కొన్నారు.

28 నుంచి అధికారులకు శిక్షణ

సామర్లకోట, న్యూస్‌టుడే: ఇటీవల ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతులు పొందిన వారికి ఈ నెల 28 నుంచి సామర్లకోటలోని విస్తరణ కేంద్రం(ఈటీసీ)లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ప్రసాదరావు శుక్రవారం తెలిపారు. పంచాయతీ విస్తరణాధికారి, పరిపాలన అధికారులుగా పనిచేసిన వారికి ఎంపీడీవోలుగా ఉద్యోగోన్నతులు కల్పించారన్నారు. వారికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కార్యక్రమాలు, గ్రామ పంచాయతీ, మండల పరిషత్ పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తామన్నారు. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి తొలివిడతగా 46 మందికి నెల రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు.

పురుషోత్తపట్నం స్టేజ్-2 పథకం నీటి విడుదల

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుత నీటి నిల్వల దృష్ట్యా ఆయకట్టు రైతులకు ఇబ్బందిలేకుండా పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందిస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. రామవరంలో పోలవరం కాలువను ఆనుకుని నిర్మించిన పురుషోత్తంపట్నం స్టేజ్-2 పథకం మోటార్లను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం జనసేన ఇన్‌ఛార్జి మర్రెడ్డి శ్రీనివాస్‌లతో కలసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. నెహ్రూ మాట్లాడుతూ 24 టీఎంసీల సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులో ప్రస్తుతం 10 టీఎంసీల నిల్వ ఉండడంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నీటి విడుదలను 900 నుంచి 1200 క్యూసెక్కులకు పెంచే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తాళ్లూరు లిఫ్టు పనులకు రూ.52 కోట్లతో టెండర్లు పిలవనున్నామన్నారు. ఏలేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబు, వైస్‌ఛైర్మన్ ఊట ఆదివిష్ణు, నాయకులు భద్రం, అప్పలరాజు, కొండబాబు, కృష్ణవర్మ, సత్తిబాబు, ఈఈ డి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ తదితరులు

నేడు పంపా జలాల వంతు..

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం గ్రామంలోని పంపా జలాశయం నుంచి ఆయకట్టుకు నేటి నుంచి నీటిని విడుదల చేయనున్నట్లు ఈఈ శేషగిరిరావు తెలిపారు. రిజర్వాయర్ కింద తొండంగి మండలంలోని సుమారు 12 వేల ఎకరాలకు సాగు నీరందుతుంది. 103 అడుగుల సామర్థ్యానికిగానూ ప్రస్తుతం 93.30 అడుగుల నీరుంది.

28న ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్'

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం): ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్'ను ఈ నెల 28న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి కడియంలోని ఎం.ఆర్.పాలెం పారిశ్రామిక ప్రాంతంలో ఆంధ్రా పేపర్ లిమిటెడ్ వద్ద ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి అమలాపురంలోని సి.వి.రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ, కాకినాడ జిల్లాకు పిఠాపురం బైపాస్‌రోడ్డులోని కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం, పశ్చిమ గోదావరి జిల్లాకు కాళ్లలోని లార్డ్‌సైజ్ కోప్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఏలూరు జిల్లాకు తాడేపల్లిగూడెం తణుకు రోడ్డులోని త్రీఎఫ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, అల్లూరి సీతారామరాజు జిల్లాకు గంగవరం మండలం కొత్తాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా జిల్లాల పరిధిలోని పీఎఫ్ సభ్యులు, పింఛనుదారులు, ఎస్టాబ్లిష్‌మెంట్లు శిబిరాలకు హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించవచ్చని ఆయన సూచించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	23,000
పాతకాయ: గండేరా	29,000
గటగట	27,000
కొత్తకాయ: గండేరా	28,000
గటగట	26,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-21,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	114-00
రిటైల్ లైవ్	136-00
డ్రెస్డ్	197-00
స్కిన్‌లెస్	224-00

ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నీలకు రూ.19 లక్షల విరాళం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వచ్చేనెలలో జిల్లా క్రీడా మైదానంలో నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ, హాకీ జాతీయ జూనియర్ మహిళా టోర్నీలకు రెండు సంస్థలు రూ.19 లక్షల విరాళాన్ని అందజేశాయి. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ షాన్‌మోహన్‌కు అరబిందో ఫార్మా ఫౌండేషన్ సీఎస్ఆర్ కింద రూ.15లక్షల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధులు ఎ.శ్రీనివాసు, డి.సుధాకర్ అందజేశారు. ఆదిత్య విద్యా సంస్థల ప్రతినిధులు సుగుణరెడ్డి, శృతి రెడ్డి రూ.4లక్షల చెక్కును కలెక్టర్‌కు అందించారు.

కలెక్టర్ షాన్‌మోహన్‌కు చెక్కు అందజేస్తున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు

ఆదిత్య విద్యా సంస్థల ప్రతినిధులు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీటవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction
కార్యాలయ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డి.నెం. 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101 మరియు శాఖ కార్యాలయం రాజమండ్రి-2

శ్రీ వాకపల్లి రాజు కి చెందిన స్థిరాస్తులకు సంబంధించి ఇ-వేలం అమ్మకం ప్రకటన

తేది.11.06.2025 నాటి ఉద్దేశిత అమ్మకం ప్రకటన 30 రోజుల గడువు ముగిసినందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9(1) తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇప్పుడు జారీచేయడమైనది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) తో చదువబడు సదరు చట్టం 54/2002 లోని సెక్షన్ 13(8) ప్రకారం మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో మీరందరూ విఫలమైనందున, ఇ-వేలం విక్రయానికి ఈ నోటీసు జారీ చేయబడింది. ఇది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / సహ-దరఖాస్తుదారులు / సహ-రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

1. వై.జి. దేవ్ & కో తరపున మేనేజింగ్ పార్టనర్: యర్ర గురుదేవులు, తండ్రి: శ్రీరామ్ మూర్తి, డి.నెం.28-9-6బి/4, సమాచారం భవనము, జాంపేట, గణేష్ చౌక్ దగ్గర, రాజమండ్రి-533103, తూర్పు గోదావరి జిల్లా (ఋణగ్రహీత)
2. యర్ర గురుదేవులు, తండ్రి: శ్రీరామ్ మూర్తి, బిజినెస్, డి.నెం.73-18-19/1, బ్లాక్ నెం.ఎ1, సాయి టవర్స్, ఎవి అప్పారావు రోడ్డు, దానవాయిపేట, రాజమండ్రి-533103, తూర్పు గోదావరి జిల్లా (హామీదారు)
3. వాకపల్లి లత, భర్త: రాజు, ఆర్కిటెక్చర్ బిజినెస్, డి.నెం.23-15-4/3/1M, ఫ్లాట్‌నెం.401, 4వ అంతస్తు, మార్కెట్ యార్డ్ దగ్గర, వసుధ ఎన్‌క్లేవ్, సుభాష్ నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా (హామీదారు)
4. వాకపల్లి రాజు, తండ్రి: వీరన్న, టీచర్, డి.నెం.23-15-4/3/1M, ఫ్లాట్ నెం.401, 4వ అంతస్తు, మార్కెట్ యార్డ్ దగ్గర, వసుధ ఎన్‌క్లేవ్, సుభాష్ నగర్, రాజమండ్రి-533101, తూర్పు గోదావరి జిల్లా (హామీదారు)
5. యర్ర పద్మావతి, భర్త: యర్ర గురుదేవులు, బిజినెస్, డి.నెం.73-18-19/1, బ్లాక్ నెం.-A1, సాయి టవర్స్, ఎవి అప్పారావు రోడ్డు, దానవాయిపేట, రాజమండ్రి-533103, తూర్పు గోదావరి జిల్లా (హామీదారు)

1. మేము M/s.శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి చెన్నై, తేది.9-11-2022, C.P. No: 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు తర్వాత 30-11-2022 తేదీనాటి పేరు మార్పునుసరించి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ యొక్క రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ద్వారా ధృవీకరించబడిన ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా 30-11-2022 నుండి వర్తింపుతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది. కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడింది, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి ఆర్‌బిఐ లో నమోదు చేయబడింది. అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ కార్యాలయం, డి.నెం. 6-12-5/1, 2వ అంతస్తు, ఓరుగంటివారి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, కోటిపల్లి బస్టాండ్ ఎదురుగా, రాజమహేంద్రవరం-533101 మరియు శాఖ కార్యాలయం రాజమండ్రి-2 (ఇకపై కంపెనీ/రుణదాతగా సూచిస్తారు) వద్ద కలిగి ఉన్న మేము దిగువ తెలిపిన విధంగా నోటీసు మీకు జారీచేస్తున్నాము.
2. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే మంజూరు చేయబడిన రుణ ఖాతా నెం. RAJA4TF1903290009 లోని బకాయి రూ.58,30,020/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ముప్పై వేల ఇరవై రూపాయలు మాత్రమే), వర్తించు తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఖర్చులుతో కలిపి మొత్తమును సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించమని మిమ్ములను కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "SARFAESI చట్టం"గా సూచిస్తారు) లోని సెక్షన్ 13(2) క్రింద 30.01.2023 తేదీ గల డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడంలో మీరు నిర్లక్ష్యం చేసినారు మరియు విఫలమయ్యారు.
3. దాని పర్యవసానంగా, సెక్యూర్డ్ క్రెడిటార్ SARFAESI చట్టంలోని నిబంధనలను అనుసరిస్తూ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని సెక్షన్ 13(4) క్రింద తేది 01.08.2023 గల నోటీసును జారీచేసినారు, తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తులను రాజమహేంద్రవరంలోని గౌరవనీయ ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి-కమ్-చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ద్వారా అడ్వకేట్ కమిషనర్‌గా నియమించబడిన అడ్వకేట్ కమిషనర్ సహాయంతో 04.03.2024 తేదీన స్వాధీనం చేసుకున్నారు. దిగువ వివరించిన హామీ గల స్థిరాస్తులను బహిరంగ వేలం మరియు/లేదా చట్టం మరియు రూల్స్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం సూచించిన ఇతర పద్ధతుల ద్వారా విక్రయించాలని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రతిపాదిస్తుంది. తేది.30.01.2023 నాటి డిమాండ్ నోటీసులో సూచించిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు రావల్సిన బకాయి రూ.58,30,020/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ముప్పై వేల ఇరవై రూపాయలు మాత్రమే) మరియు వర్తించు తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, న్యాయపరమైన మరియు ఇతర యాదృచ్ఛిక ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు చట్టం మరియు రూల్స్‌లో పొందుపరిచిన నిబంధనల ప్రకారం ఈ నోటీసు పత్రికా ప్రచురణ తేది నుండి 30 రోజుల వ్యవధితో "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే & అక్కడ ఏముందో అది" అనే ప్రాతిపదికన ఆన్‌లైన్ బహిరంగ ఇ-వేలం ద్వారా దిగువ ఆస్తిని విక్రయించబడును.

ఋణగ్రహీతల యొక్క పేరు / సహ-ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	వాకపల్లి రాజుకి సంబంధించిన ఆస్తి యొక్క వివరణ	ధరావత్తు (EMD) జమచేయు వివరములు	వేలం తేది & సమయం	సంప్రదించబడాల్సిన వ్యక్తి మరియు తనిఖీ తేది
1. వై.జి. దేవ్ & కో 2. యర్ర గురుదేవులు 3. వాకపల్లి లత 4. వాకపల్లి రాజు 5. యర్ర పద్మావతి	చెల్లించాల్సిన మొత్తం రూ.58,30,020/- (అక్షరాల యాభై ఎనిమిది లక్షల ముప్పై వేల ఇరవై రూపాయలు మాత్రమే) వడ్డీ, వ్యయాలు, ఖర్చులు, చట్టబద్ధ మరియు అన్ని అనుషంగిక ఖర్చులు. రుణ ఒప్పందం నెం. RAJA4TF1903290009 డిమాండ్ నోటీసు తేది: 30.01.2023	తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం సబ్-జిల్లా, పెద్దాపురం మండలం, పెద్దాపురం మునిసిపాలిటీ ఏరియా, పెద్దాపురం గ్రామము, వార్డు నెం.17, కొత్త వార్డు నెం.1ఏ, కొండయ్యపేట, యానాదిగూడెం స్ట్రీట్, బృందావన కాన్వెంట్ ఆర్‌సిసి బిల్డింగ్ మరియు పూరిల్లు, డి.నెం. 1-4-3బి, అసెస్‌మెంట్ నెం. 1062006835 నందు 383 చ॥గ॥ లేదా 320.23 చ॥మీ॥ స్థలము. దీనికి హద్దులు: తూర్పు: లంకా దయామణికి చెందిన గోడ-56.0 అ॥; దక్షిణం: రాజావీధి-61.6 అ॥; పడమర: బోరా అచ్చియమ్మ యొక్క ఇల్లు-56.0 అ॥; ఉత్తరం: రాజావీధి-61.6 అ॥. ఈ పై హద్దుల మధ్యలోని 383 చ॥గ॥ లేదా 320.23 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందలి ఆర్‌సిసి భవనము. (రాజమండ్రి సబ్ రిజిస్ట్రార్ నందు మార్ట్‌గేజ్ ఆస్తి దస్తావేజు నెం.3404/2019 మరియు పెద్దాపురం సబ్ రిజిస్ట్రార్ నందు విక్రయ దస్తావేజు నెం. 46/2003 ప్రకారము ఆస్తికి అనుగుణంగా)	EMD ని DD ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట జమచేయవలెను బ్యాంకు పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి- 400710, ఖాతా నెం. 230010200005265, IFSC కోడ్: UTIB0000230	29-08-2025 సమయం: ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు	డి.రామ్‌మోహన్ సంప్రదించవలసిన నెం. 9849824075 సిహెచ్. శ్రీనివాసరావు సంప్రదించవలసిన నెం. 9959912922 కస్టమర్ కేర్ 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది: 22-08-2025 సమయం: ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు

రిజర్వుధర మొత్తం: రూ.49,21,200/- (అక్షరాల నలభై తొమ్మిది లక్షల ఇరవై ఒక్క వేల రెండు వందల రూపాయలు)
ఇఎండీ మొత్తం: రూ.4,92,120/- (అక్షరాల నాలుగు లక్షల తొంభై రెండు వేల నూట ఇరవై రూపాయలు)
బిడ్ పెంపుదల: రూ.25,000/- మరియు అలాంటి గుణిజాల్లో గల పెంపుదల
ఇఎండీ సమర్పించుటకు చివరి తేది: 28.08.2025, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుంచి సా॥ 5.00 గం॥ల వరకు

ఇ-వేలం తేది అనగా 29.08.2025 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి ఆగు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేనియెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని మరియు బకాయి శేషం ఏదేని ఉన్నచో అది వడ్డీ మరియు వ్యయంతో రాబట్టుకోబడునని ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు ఇందుమూలంగా ప్రకటించడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ క్రియేట్ చేసుకోవడానికి, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటిలో సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. పేరు: శ్రీ గౌరవ్ నంబూదిరి, ఫోన్ నెం.9833922941, Email id: gaurav.n@samil.in మరియు ఆస్తికి సంబంధించిన వివరాలు కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి డి.రామ్‌మోహన్ గారిని ఫోన్: 9849824075 నందు ఆఫీసు పనిదినములలో పనివేళల నందు సంప్రదించవచ్చును. ఎట్టి కారణములు చూపకుండానే ఏదేని లేదా అన్ని బిడ్లను తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి ఉంది. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్ సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్సైట్ https://eauctions.Samil.in/home ను చూడగలరు. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడగలరు.

ప్రదేశము: రాజమండ్రి, తేది: 25-07-2025 సం/-అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

BUSINESS OFFER

GK గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేటు తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును లేదా అధిక రుణం ఇప్పించబడును ✆ 8897731257.

PEOPLE CARE

OLD AGE HOME

స్వామి వివేకానంద గ్రూప్, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99590 31122.

రామకృష్ణ గ్రూప్ (AP No:1), VJA. వృద్ధులకు, పేషంట్ల సేవకు, ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99590 21122, 99635 21122.

REAL ESTATE

FLAT FOR SALE

JAGGAMPETA

FLAT FOR SALE

2 BHK, 950 Sft, East & West Facing with Car Parking, Generator, CC Cameras, AP RERA Approved, Nr. Nehru Colony, Main Road Facing, JAGGAMPETA
PRICE: 35 LAKHS INCLUDING ALL
DVR GRAND
✆ 9989066678

GENERAL

Offering 14000 Sft space in top floor of an apartment complex in a gated community near Sarpavaram junction for outright sale. Has 20 plus rooms and all amenities. Suitable for company guest house. Interested parties can contact Murali at: 8879972997

కాకినాడ -విద్యానగర్ గ్యాస్ కంపెనీ ప్రక్కన హనీస్రీ ఎన్‌క్లేవ్‌నందు GF+1, 2 BHK ఫ్లాట్ ఫుల్లీ ఫర్నిష్డ్‌తో అమ్మకం. నో మీడియేటర్స్. ✆ 94907 89177, 99498 82199.

HOUSE FOR SALE

GENERAL

రాజమండ్రి హుకుంపేట, D-బ్లాక్‌నందు తక్షణమే ఇంటి నిర్మాణమునకు 80% లోన్‌తో 183 గ॥ల E/W/F స్థలములు కలవు. గజం: 13,500/- 2 BHK హౌస్ 49 లక్షలు, విల్లాస్ 80 లక్షలు. ✆ 81431 43082, 73861 43082.

LAND FOR SALE

GENERAL

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం సింహాద్రి ఇంజినీరింగ్ కాలేజీ దరి ఒక ఎకరా ఆరు సెంట్లు భూమి అమ్మకమునకు కలదు. ✆ 9849656664.

రాజమండ్రికి 30 కి.మీ. దూరంలోగల మురారి, గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ల రోడ్డు ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మబడును. (నో బ్రోకర్స్), ✆ 90329 88265.

PLOT FOR SALE

KAKINADA RURAL

కాకినాడ, ఇంద్రపాలెం, S.అచ్యుతాపురం, జనచైతన్య లేఔట్, LP.No:82/96, 240 చదరపు గజాల నార్త్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర:9949958345

GENERAL

122.44/ 125.66/ 139/ 143.11/ 173.94 Sq. యార్డ్స్ రెసిడెన్షియల్/ కమర్షియల్ సైట్స్ అమ్మబడును. జనార్దన్ మిల్లు రోడ్, శివ ఎన్‌క్లేవ్ అపార్ట్మెంట్ ప్రక్కన, తాళ్ళపూడి. ✆ 83090 25067.

EENADU eClassifieds

TO LET

COMMERCIAL

బాలాజీపేట, రాజమండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీపంలో నూతనంగా నిర్మించబడుచున్న కమర్షియల్ బిల్డింగ్ నందు కమర్షియల్ స్పేస్ లీజుకు ఇవ్వబడును. (G+3), ఒక్కొక్క ఫ్లోర్ 2500 Sft. ✆ 93329 88265.

SECOND SALE

పెద్దాపురం వడ్లమూరు రోడ్డులో లలితా రైస్‌మిల్ I ఎదురుగా 4 ఎ॥ల స్థలం అందుగల లేటెస్ట్ ఇంపోర్టెడ్ మిషనరీతో గల రైస్‌మిల్ వేలం ద్వారా అమ్మబడును. ✆ 93939 44595, 98489 44595.

JOBS

Wanted Teachers: High School Telugu, English, Maths, Physics and P.E.T. Accommodation will be provided. Cell: 916082 4848, 91609 04848.

Hyderabadలో Job కోసం wait చేస్తున్న వారి కోసం మంచి అవకాశం, Monthly Rs. 12,000 నుండి 35,000 వరకు salary ఇవ్వబడును, Interview కోసం కాల్ చేయండి. సంప్రదించవలసిన ఫోన్ నెంబరు: 70930 00999, 82978 77277 www.philipschoolofmusic.com

స్వామి వివేకానంద ఓల్డేజ్ హోం, VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు 10th ఆపై చదివి, 20-30 వయస్సు కలిగిన (M/F) వర్కర్లు కావలెను. భో.వ.+జీతం: 18-20 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 99635 21122, 99631 01122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం (TG No.1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషంట్ల సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు వర్కర్లు కావలెను. భో+వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9281465319, 9553461177

రామకృష్ణ గ్రూప్, VJA, HYD, న్యూఢిల్లీ కొరకు బిలి కాలర్స్, కస్టమర్ కేర్ మరియు అన్ని రకాల ఆఫీస్ స్టాఫ్ స్త్రీ/పు కావలెను. భో.వ + మంచి జీతం. ఇంటర్వ్యూ VJA. ✆ 95025 01122, 96769 01122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీ కేర్ కొరకు వర్కర్లు కావలెను. భో.వ+జీతం. 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్ కలదు. ✆ 95736 91122, 99490 21122

రామకృష్ణ గ్రూప్ HYD, VJA, న్యూఢిల్లీ కొరకు 10th ఆపైన చదివిన 20-25 సం.ల వయస్సు కలిగిన, అనుభవం కలిగిన డ్రైవర్లు కావలెను. భో+వ+ మంచి జీతం. ఇంటర్వ్యూ VJA. ✆ 99590 21122, 99635 21122.

కాకినాడ & రాజమహేంద్రవరంలో M4S గ్రూప్ ఆఫ్ కంపెనీ సెక్యూరిటీస్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్, అకౌంట్స్ మరియు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. సెల్: 96030 36664, 96030 36665.

శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషెంట్స్ / పిల్లలను చూసుకొనుటకు ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K ✆ 99120 11499, 99120 11899.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-55** పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.